# 7

# యేసుకు కలిగిన శోధనలు

## (4:1-11)

యేసు యొక్క దైవికమైన కుమారత్వమును దేవుడు ప్రకటించిన తదుపరి (3:17), శోధింపబడుటకు ఆయన అరణ్యములోనికి కొనిపోబడెను. తరుచుగా, అధ్యాత్మికముగా ఉన్నతమైన అనుభవమును అనుభూతి చెందిన వెనువెంటనే శోధన ఎదురౌతోంది.[1] అయన తన పరిచర్యను ప్రారంభించుచుండిన సందర్భములో అరణ్యములోని ఈ పరిక్ష యేసు యొక్క గుణశీలమును రుజువు పరచుటకు ప్రయోజనకరమగును. "దేవుని కుమారుడై యుండుటలో గల అర్థమేమిటి?" అను ప్రశ్నకు ఈ వృత్తాంతము సమాధానము నిచ్చును. యేసు తన నిజమైన కుమారత్వమును ప్రదర్శించుటకు దేవుని యెడల విశ్వసనీయమైనవాడై యుండవలెను, మరియు ఎన్ని కష్టములు ఎదుర్కోనవలసి వచ్చినప్పటికిని, సమస్త విషయములలో ఆయన దేవునికి విధేయుడై యుండవలెను. "ఆయన కుమారుడైయుండియు తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను" అని హెబ్రీ పత్రిక రచయిత సెలవిచ్చుచున్నాడు (హెబ్రీయులకు 5:8).

యేసు ఎదుర్కొనిన శోధనల గూర్చిన కథలో, ఇశ్రాయేలు ప్రజలు ఐగుప్తు దేశములోనుండి వాగ్దానము చేయబడిన ప్రదేశమునకు నడిపించుచు కొనిపోయిన మోషే గూర్చిన కథలోని అనేక పోలికలున్నవి. ఈ ఇరువురును అరణ్యములోనికి కొనిపోబడిరి (4:1; నిర్గమకాండము 19:1, 2), ఇరువురును నలువది రాత్రింబగళ్లు ఉపవాసముండిరి (4:2; నిర్గమకాండము 34:28; ద్వితీయోపదేశకాండము 9:9), మరియు ఉన్నతమైన పర్వత శిఖరము మీది నుండి వారి ముందుండిన రాజ్యములు చూపించబడెను (4:8; ద్వితీయోపదేశకాండము 3:27; 34:1-4).[2] అట్లయినప్పటికిని, యేసునకను, అరణ్యములో నలువది సంవత్సరముల సంచరించిన ఇశ్రాయేలు జనాంగమునకును మధ్య ఒక గొప్ప సంబంధము ముడిపెట్టబడి యున్నది. యేసు ఇశ్రాయేలీయులు ఎదుర్కొనిన పరీక్షల మధ్య గల సంబంధమును డగ్లస్ ఆర్. ఏ. హేర్ గమనించాడు, దాని వివరము ఇలా ఉన్నది:

> మత్తయి రాసిన సువార్తలోని మూడు శోధనల వరుస క్రమము, ఇశ్రాయేలు జనాంగము ఎదుర్కొనిన మూడు పరీక్షల కాలక్రమానుగత క్రమమను ప్రతిబింబించుచున్నది. "కుమారుడు" అని దేవుని చేత సంబోధింపబడిన ఇశ్రాయేలు జనాంగము (హోషేయ 11:1; ద్వితీయోపదేశకాండము 8:5 చూడుము). ప్రతి పరీక్షలోను విఫలమయ్యింది, కానీ యేసు అలా కాదు, ఆయనకు ఎదురైన ప్రతి పరీక్షకు దృఢనిశ్చయముతో కూడిన విశ్వసనీయతతో ప్రతిస్పందించుట ద్వారా ఆయన దేవుని కుమారుడని పిలువబడుటకు అర్హుడై యున్నాడని ప్రదర్శించుచున్నాడు.[3]

అర్. టీ. ఫ్రాన్స్ గుర్తించిన మరొక వివరము ఇలా వున్నది. "యేసు నిజమైన ఇశ్రాయేలుగా గర్భమున ధరింపబడుట, ఇదివరకే మత్తయి చేత 2:14, 15లో రూఢిచేయబడిన విషయము, ఇప్పుడు ఈ శోధనలలో సంపూర్ణమైన వ్యక్తీకరణమునకు చోటు చేసికొనుచున్నది."[4]

## పరిచయము (4:1, 2)

**[1]అప్పుడు యేసు అపవాది చేత శోధింపబడుటకు ఆత్మ వలన అరణ్యమునకు కొనిపోబడెను. [2]నలువది దినములు నలువది రాత్రులు ఉపవాసముండిన పిమ్మట, ఆయన ఆకలిగొనెను.**

**వచనము 1.** యేసు బాప్తిస్మమును చుట్టుముట్టి యుండిన విశేషమైన సంఘటనల పిమ్మట (3:13–17), **యేసు ఆత్మ చేత అరణ్యమునకు కొనిపోబడెను,** అచ్చట ఆయన శోధన పరీక్షలను భరించాడు. "వెంటనే పరిశుద్ధాత్మ అయనను అరణ్యములోనికి త్రోసికొనిపోయెను" అని మార్కు సువార్త రచయిత చెప్పుచున్నాడు (మార్కు 1:12). "యేసు ... **ఆత్మ** చేత అరణ్యములో నడిపింపబడెను" అని లూకా సువార్తికుడు చెప్పుచున్నాడు (లూకా 4:1).

యేసు యొర్దాను ప్రాంతమును విడిచి అరణ్యములోని మరొక ఉన్నతమైన స్థానమునకు వెళ్లాడని మత్తయి సువార్తికుడు రచించిన వివరములోని "నడిపింపబడెను" అను క్రియా పదము సూచించుచున్నది. ఈ అరణ్యము సరిగ్గా ఎక్కడ ఉండెనో మనకు తెలియనప్పటికిని, అది యెరికో మరియు యెరూషలేము పట్టణములకు మధ్య గల మిట్ట పల్లాలున్న పర్వత శ్రేణిలో ఏదో ఒక చోటై యున్నదని సాంప్రదాయము తెలియజెప్పుచున్నది. ఆ నిర్దిష్ట స్థానము గూర్చి అతి తరుచుగా చెప్పుకొనబడుచుండు పర్వతము, క్వారంటేనియా ("నలుబది") పర్వతమై యున్నది. స్థానికంగా అది "శోధన పర్వతము" అని చెప్పుకొనబడును, ఇది యెరికో పట్టణమునకు పశ్చిమమున ఒకటిన్నర మైళ్ల దూరములో నున్నది.[5]

యేసు దుష్టుని చేత **శోధింపబడనట్లు** పరిశుద్ధాత్మ ఆయనను అరణ్యములోనికి నడిపించెను. సందర్భమునుబట్టి, గ్రీకు క్రియా పదము "పరీక్ష, నిజస్వభావమును బయలుపరచునట్టి సత్యశోధన" అనిగాని "శోధన, ప్రలోభము" అనిగాని సూచింపవచ్చును.[6] పరీక్ష నిర్వహించుచుండిన ప్రతినిధి దుష్టుడై యుండెను, గనుక యేసు దుష్టత్వమునకు పూనుకొనునట్లు శోధింపబడుచుండెనని ఈ వివరణ సూచించుచున్నది.[7] అయితే దేవుడు విశ్వాసులను పరీక్షించునప్పుడు వారు చెడు క్రియలు చేయవలెనని ఆయన వారిని శోధించడు (యాకోబు 1:13). అపవాది విశ్వాసులను పరీక్షించునట్లు దేవుడు అనుమతించును, కానీ ఆయన ఎల్లప్పుడు అట్టి శోధన పరిక్షలలో నుండి తప్పించుకొను మార్గమును సహితము ఆయన సమకూర్చును (1 కొరింథీయులకు 10:13).

యేసు ఎదుర్కొనిన శోధన దేవుని చిత్తప్రకారమైనవై యుండినవి. యేసు దుష్టుని ఎదుర్కొనుట ఏదో ప్రమాదవశాత్తు సంభవించిన సంఘటన కాదు; అది ప్రణాళిక ప్రకారము నిర్మితమైనదై యుండినది. అపవాది యేసును ఎక్కడ కనుగొనగలడో వానికి తెలిసియుండినది, మరియు సాతాను ఏదో ఒక విధంగా ఆయనను సంధించుటకు వచ్చునని యేసు ఎరిగియుండెను. ఆయన చేయవలెనని దేవుడు ఆయన కొరకు నియమించిన పని నిమిత్తము "ఆయన శోధింపబడునట్లును, అట్టి శోధనల మూలమున పాపము లేనివాడుగా రుజువుచేసికొనునట్లును" యేసు శోధింపబడవలసిన అవసరముండినది[8] (హెబ్రీయులకు 4:15 చూడుము).

శోధకుడు, అపవాది (*diabolos*) అని సంబోధింపబడుచున్నాడు, ఇది "అపవాదులు వేయువాడు" లేక "అపనిందలు మోపువాడు" అని అర్థమిచ్చు పదమై యున్నది. మత్తయి

4:10లో, యేసు వానిని "సాతానా" అని పిలుచుచున్నాడు; మరియు యోబు 1:6–11లో, యోబు విషయంలో నిందలు మోపినవాడు "విరోధియైనవాడు" లేక "సాతాను" అయియుండెను. వాడు "రాత్రింబగళ్లు మన దేవుని యెదుట మన సహోదరుల మీద నేరము మోపువాడని" యోహాను చెప్పుచున్నాడు (ప్రకటన 12:10). వాడు దయ్యములకు అధిపతియైన బయల్జెబూలై యున్నాడు (మత్తయి 12:24; మార్కు 3:22). వాడొక సర్పముగా (ఆదికాండము 3:1–5; 2 కొరింథీయులకు 11:3; ప్రకటన 20:2), "ఒక గర్జించు సింహముగా" (1 పేతురు 5:8), "యెఱ్ఱని మహాఘటసర్పముగా" (ప్రకటన 12:3) చిత్రీకరింపబడియున్నాడు. వాడు "వెలుగు దూతగా" వాని వేషమును మార్చుకొనగలడని పరిశుద్ధ సత్యవేదము హెచ్చరించుచున్నది (2 కొరింథీయులకు 11:14). సాతాను "ఈ లోకాధికారి" అని యేసు చెప్పాడు (యోహాను 16:11). వాడు "ఈ యుగ సంబంధమైన దేవత" అనియు (2 కొరింథీయులకు 4:4), "వాయుమండల సంబంధమైన అధిపతి" అనియు (ఎఫెసీయులకు 2:2) పౌలు ప్రస్తావించుచున్నాడు.

**వచనము 2.** శోధకుని ఎదుర్కొనుటకు సిద్ధపడుచు, యేసు **నలువది దినములు నలువది రాత్రులు ఉపవాసముండెను**. "ఆ దినములలో ఆయన ఏమియు తినలేదు" అని లూకా మామూలు మాటల్లో సెలవిచ్చుచున్నాడు (లూకా 4:2). యేసు ఉపవాసముండిన ఈ కాలము పాత నిబంధనలోని ఇశ్రాయేలీయుల గొప్ప నాయకులకు అనుగుణముగా ఉన్నది. మోషే దేవుని యొద్దనుండి ధర్మశాస్త్రమును పొందక మునుపు సీనాయి పర్వతముపై నలువది దినములు మరియు నలువది రాత్రులు ఉపవాసముండినాడు (నిర్గమకాండము 34:28; ద్వితీయోపదేశకాండము 9:9; 10:10). కర్మెలు పర్వతముపై బయలు ప్రవక్తలను ఓడించిన తరువాత, యెజబెలు ఆగ్రహము నుండి తప్పించుకొనునట్లు పారిపోవుచుండిన ఏలియా నలువది దివారాత్రులు ఉపవాసముండినాడు (1 రాజులు 19:8). ఈ సందర్భములన్నిటిలోను, వారు ఒక అధ్యాత్మిక హేతువునుబట్టి ఉపవాసముండిరి. ఇందుకు తగినట్టుగా యేసు ఉపవాసముండినాడు.

యేసు ఉపవాసముండిన దాని ఫలితంగా **ఆయన ఆకలిగొన్నాడు**. ఆకలి ఒకరిని శారీరకంగా బలహీనులను చేయును, గనుక సహజంగానే ఒకరి మనస్సు ఆహారము వైపు మళ్లుటకును, ఇతరులకు సంబంధించిన విషయాల గూర్చి – అధ్యాత్మిక అవసరములతో సహ పట్టించుకొనకుండుటకును అది హేతువౌతోంది.[9] యేసు ఆకలి చేత బాధపడుట మాత్రమే కాదు, కానీ అరణ్యములో ఎదురయ్యే అపాయములకు కూడ గురయ్యాడు. యేసు అరణ్యములో "అడవిమృగములతో కూడ నుండెను" అని మార్కు వర్ణించుచున్నాడు (మార్కు 1:13).

### మొదటి శోధన (4:3, 4)

**[3]ఆ శోధకుడు ఆయన యొద్దకు వచ్చి, నీవు దేవుని కుమారుడవైతే, ఈ రాళ్లు రొట్టెలగునట్లు ఆజ్ఞాపించుమనెను. [4]అందుకాయన,**

> **మనుష్యుడు రొట్టె వలన మాత్రము కాదు, గాని దేవుని**
> **నోట నుండి వచ్చు ప్రతి మాటవలనను జీవించునని రాయబడి యున్నదనెను.**

**వచనము 3.** యేసు అకలిగొనియుండగా, సాతాను ఆయన యొద్దకు వచ్చి అయనను ఎదుర్కొన్నాడు. సాతానును మత్తయి **శోధకుడు** అని చిత్రించుచున్నాడు, వాని ధ్యేయమంతా కూడ వాని శోధనలకు గురయ్యేవారు చెడు పనులు చేయునట్లు వారిని ఒప్పించుటయై యుండినదని మత్తయి సూచించుచున్నాడు (1 కొరింథీయులకు 7:5; 10:13; 1 థెస్సలొనీయలకు 3:5 చూడుము). ఈ నిర్దిష్ట సందర్భములో సాతాను, భౌతిక రూపమునకు సంబంధించినంత వరకు, అధవా ఏదైనా ఉన్నా గాని, భౌతిక రూపమును సూచించునట్టు ఈ వాక్యభాగములో ఎటువంటి సూచనయైనను ఇయ్యబడలేదు.

యేసును ప్రస్తుతించుచు దేవుడు పలికిన మాటలను వక్రీకరించుట ద్వారా సాతాను, యేసును ఎత్తిపొడుపు మాటలతో దెప్పిపొడిచాడు (3:17 చూడుము). వాడు, **నీవు దేవుని కుమారుడవైతే,** అని పలికాడు. శోధకుడు సరిగ్గా యేసు స్వాధికారముతో కూర్చుండిన విషయముపైనే దాడి చేశాడు. "నీవు దేవుని కుమారుడవై యున్నందునుబట్టి, నీవేమి చేయగలవో నాకు చేసి చూపించుమని" సాతాను భావించి యుండుననుటకు గ్రీకు భాషలో నున్న ఈ వాక్య నిర్మాణము ఆస్కారమిచ్చుచున్నది.

యేసు శారీరకంగా బలహీనుడై యున్న సమయంలో సాతాను ఆయన యొద్దకు వచ్చాడు (4:2). విశ్వాసులు అత్యంత బలహీనులై యున్న సమయంలో వారిపై దాడిచేయుటకు సాతాను వెదుకుచుండును. యేసు ఆకలిగొనుచుండిన సందర్భమును ఆధారంచేసుకొని, వాడు **ఈ రాళ్లు రొట్టెలగునట్లు ఆజ్ఞాపించుమనెను.** అరణ్యములో రాళ్లకేమి కొదువలేదు, కావలసినన్ని ఉన్నాయి (3:8, 9 చూడుము), గనుక ఈ రాళ్లలో కొన్ని వాడుక చొప్పున యేసు తినుచుండిన రొట్టెల రూపములో ఉండియుండవచ్చును (7:9 చూడుము). రాళ్లను రొట్టెలగునట్లు మార్చుట యేసుకు సుళువైన కార్యమై యుండును. యేసు అటుతరువాత నీళ్లను ద్రాక్షరసముగా మార్చాడు, కొన్ని చేపలు మరియు రొట్టెలతో బహూగా కూడుకొని యుండిన జనసమూహమునకు ఆహారం పెట్టాడు (యోహాను 2:6–11; మత్తయి 14:13–21; 15:32–38). దేవుని సమకూర్పులను యేసు సందేహించునట్లు చేయవలెనని సాతాను ప్రయత్నించాడు.

**వచనము 4.** ఈ శోధనలను ఎదిరించుటకు ఆయన తన దైవికమైన శక్తిని ప్రయోగించుటకు బదులుగా, యేసు వాటిని ప్రతి మానవుడు ఎదుర్కొన వలసిన విధానములో ఎదుర్కొన్నాడు – దేవుని వాక్యము యొక్క శక్తిపైనే ఆధారపడుట. యితర శోధనలకు వలెనే, ఆయన లేఖనములలో రాయబడి యున్న మాటలతో ఈ శోధనకు కూడ సమాధానమిచ్చాడు: **మనుష్యుడు రొట్టె వలన మాత్రము కాదు, గాని దవుని నోట నుండి వచ్చు ప్రతి మాట వలనను జీవించునని రాయబడి యున్నదనెను.** యేసు చెప్పిన ఉల్లేఖనము సెప్టుజింట్‌లోని ద్వితీయోపదేశకాండము 8:3లో కలదు. ఆ వాక్యభాగము తన "కుమారుడు" ఇశ్రాయేలు (నిర్గమకాండము 4:22), ఆయన సమకూర్చు సమకూర్పులపైనే ఆధారపడవలెనని దేవుడు వానికి చేయుచుండిన ఉపదేశము గూర్చినదై యున్నది (నిర్గమకాండము 16; కీర్తనలు 78:17–20 చూడుము). దేవుని జనాంగము ఐగుప్తు దేశమును విడిచి బయలుదేరిన తదనంతరము, అరణ్యములో వారు ఆకలిగొనునట్లు అనుమతించుట ద్వారా ఆయన వారి విశ్వాసమును పరీక్షించాడు. వారు మోషే అహరోనులకు విరోధముగా సణిగారు. కొందరైతే, క్రమము తప్పక, అనుదినము లభ్యమగుచుండిన ఆహారము నిమిత్తము ఐగుప్తుకు తిరిగి

వెళ్లిపోవలెనని ఆశించారు. వారు అల్పవిశ్వాసులై యుండినప్పటికిని, దేవుడు తన కృపామహదైశ్వర్యమ చొప్పున వారి కొరకు మన్నాను, అనగా "ఆకాశము నుండి ఆహారమును" కురిపించుట ద్వారా వారి గూర్చి తగు శ్రద్ధ వహించాడు. ఆయన ప్రజలు ఆయనయందు నమ్మకముంచవలెనని దేవుడు వారికి నేర్పించుచుండెను.

యేసు, ప్రాచీన ఇశ్రాయేలువలెగాక, దేవుని కుమారుడుగా అందుకు సముచితమైన విశ్వాసమును ప్రదర్శించాడు. ఆయన సణుగలేదు, సరికదా పరిస్థితులను తన సొంత ఆధీనములోనికి తీసికొనలేదు. ఆయన పొందిన బాప్తిస్మము సమయంలో ఆయనకీయ్యబడిన పరిశుద్ధాత్మా శక్తిని తన స్వలాభాపేక్ష నిమిత్తము ప్రయోగించలేదు. దానికి బదులుగా దేవుడే తన వాగ్దానములను నెరవేర్చుచు ఆయన అవసరముల నిమిత్తము సమస్తమును సమకూర్చునని అయన వినమ్రతతో విశ్వసించాడు.

"రొట్టె వలన మాత్రము జీవించడు" అను మాటలు "రొట్టె యొక్క ప్రాముఖ్యతను తక్కువచేయవు (పాలస్తీనాలో రొట్టె 'అహారము'నకు పర్యాయ వస్తువై యుండినది), కానీ దాని ప్రత్యేకమైన ప్రాముఖ్యతను కాదనునని లియోనే మోర్రిస్ యుక్తముగా నుడివాడు. జీవనాధారము నిమిత్తము ఆహారమును మాత్రమే ఆధారంచేసుకొని బ్రతికెడు బ్రతుకు అతి దరిద్రమైన బ్రతుకని ఆయన పలికాడు."[10] "నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటయు, ఆయన పని తుది ముట్టించుటయు నాకు ఆహారమై యున్నదని" యేసు చెప్పాడు (యోహాను 4:34). ఇంతేగాక, వారు భౌతికపరమైన విషయముల వెంటబడకూడదు (ఆహారము, నీళ్లు, వస్త్రములు), కానీ దేవుని రాజ్యము వారి హృదయములలో ప్రథమ స్థానాన్ని ఆక్రమించుకొనవలెనని ఆయన తన శిష్యులకు ఉపదేశించాడు (6:31-33).

### రెండవ శోధన (4:5-7)

**5అంతట అపవాది పరిశుద్ధ పట్టణమునకు ఆయనను తీసుకొనిపోయి, దేవాలయ శిఖరమున**
**ఆయనను నిలువబెట్టి, 6-నీవు దేవుని కుమారుడవైతే, క్రిందికి దుముకుము**
**-ఆయన నిన్ను గూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును;**
**నీ పాదమెప్పుడైనను రాతికి తగులకుండ వారు**
**నిన్ను చేతులతో ఎత్తికొందురు**
**7అని రాయబడి యున్నదని ఆయనతో చెప్పెను. అందుకు యేసు,**
**-ప్రభువైన నీ దేవుని నీవు శోధింపవలదని, మరియొక చోట రాయబడి యున్నదని వానితో చెప్పెను.**

**వచనము 5.** అటుతరువాత, అపవాది యేసును యెరూషలేము పట్టణమునకు, అది **పరిశుద్ధ పట్టణమని** ప్రస్తావింపబడుచున్నది (నెహెమ్యా 11:1, 18; యెషయా 48:2; 52:1; దానియేలు 9:24; ప్రకటన 11:2 చూడుము). దావీదు పరిపాలించుచుండిన కాలములో, యెరూషలేము ఇశ్రాయేలు దేశమునకు ముఖ్యపట్టణమయ్యింది. గనుక, అది తన కుమారుడైన సొలొమోను జీవముగల దేవుని కొరకు పరిశుద్ధ దేవాలయమును నిర్మించిన స్థలమయ్యింది. కాబట్టి, దేవుని సన్నిధానమే ఆ పట్టణాన్ని "పరిశుద్ధము" చేసినది. ప్రకటన గ్రంథం ముగింపులో ఈ భాష పరలోక సంబంధమైన పట్టణమునకు, నూతన యెరూషలేమునకు,

దేవుడు తన జనులతో నివాసముండు పట్టణమునకు మార్చబడింది (ప్రకటన 21:2, 10; 22:19).

చేయటకు యేసు ఎన్నుకొనని ఏ కార్యమునైనను చేయించుటకు సాతానుకు అధికారము లేదు. ఈ అవగాహనతో అర్థంచేసికొనట్లయితే, అపవాది **ఆయనను తీసుకొనిపోయి** (4:8 చూడుము) అని చెప్పబడుట ఆ స్థలానికి సాతాను యేసును నడిపించాడనియు యేసు స్వచ్ఛందంగా వాని నాయకత్వాన్ని అనుసరించాడనియు మాత్రమే సూచించుచున్నదగును. అదొక మామూలు ప్రయాణ విధానముగాక ఇతరమైన దేదైనను అయియుండవచ్చునని ఈ వాక్యభాగములోనిది ఏదియు సూచించుటలేదు.

యెరూషలేమునకు వెళ్లిన తరువాత సాతాను యేసును **దేవాలయ శిఖరమున నిలువబెట్టాడు**. "శిఖరము" అను పదము ఎక్కువగా "పర్వతశ్రేణిలో ఒక భాగము" అని అక్షరార్థముగా అనువదింపబడవచ్చును; అది అత్యున్నత శిఖరము ("మొన"/"కొన") లేక పరమావధిని ("అంచు")ను సూచించుచున్నది. గ్రీకు పదము *hieron*, "దేవాలయము" అని అనువదింపబడిన పదము, సాధారణంగా దేవాలయ సముదాయమునకు పెట్టబడిన పేరై యున్నది. దేవాలయ శిఖరమున యేసు నిలువబెట్టబడిన ఖచ్చితమైన చోట నేటికిని ఒక చర్చనీయాంశమైన విషయంగానే మిగిలియున్నది. రాబర్ట్ హెచ్. గుండ్రి ఈ విషయంలో మూడు సాధ్యతలను సూచించుచున్నాడు: (1) దేవాలయము యొక్క శిఖరమే, (2) దేవాలయ ప్రదేశ ద్వారబంధముపై నుండి రాయి, మరియు (3) దేవాలయ వెలుపలి ప్రాంగణమునకు (రాచ మండపము)[11] నైరుతి దిశలో నుండిన మూల మూడవ విషయాన్ని ఎంపికచేసికొన్నట్లయితే, అది అత్యంత ఎత్తైన స్థలమై యుండునని భావింపబడుచున్నది, "కిద్రోను లోయలోనికి దాదాపుగా రెండు వందల అడుగుల లోతుండవచ్చును."[12] ఈ లోతును జోసీఫస్ ఇలా వర్ణించుచున్నాడు:

> సూర్యుని క్రింద గల దేనినైనను పేర్కొనుట కంటె ఉత్తమంగా పేర్కొనబడుటకు [రాచ మండపము] యోగ్యమైనదై యున్నది; ఏలయనగా లోయ చాలా లోతైనదిగా ఉన్నది, దాని అడుగు భాగము కానరాదు, ... ప్రాకారము యొక్క పైగోడ మీద నుండి ఎవరైనా క్రిందికి తొంగి చూచునట్లయితే, లేక ఆ రెండు ఉన్నతాంశముల మీది నుండి క్రిందికి చూచినట్లయితే, వాని తల తిరిగిపొతొంది (వాని కళ్లు చీకట్లు కమ్ముకొంటాయి). గనుక వాని దృష్టి ఇంతటి భారీ లోతును చేరుకొనజాలదు.[13]

ఈ సంఘటనకు సంబంధించి యూదులు కలిగియుండిన ఒక ప్రత్యేకమైన నమ్మకమునుబట్టి సాతాను యేసును దేవాలయ పర్వత శిఖరమునకు తోడుకొని వెళ్లియుండవచ్చును. యూదా మత బోధకులకు సంబంధించిన ఉత్తరోత్తర సాంప్రదాయము ఇలా చెప్పుచున్నది, "రాజు, మెస్సీయ, తనను తానే బయలుపరచుకొను సందర్భంలో, ఆయన వచ్చి దేవాలయము యొక్క పైకప్పు మీద నిలువబడును."[14] తేజోవంతమైన ఆయన స్వరూపము ఇశ్రాయేలు ప్రజలందరు ఆయనయందు విశ్వసించుటకు హేతువగును. గుండ్రీ, యూదుల ఈ నమ్మకమును గుర్తించినవాడై, ఇలా రాయుచున్నాడు, "ఏకాంత ప్రయోజనము నిమిత్తము దైవికమైన సమకూర్పును మూలధారముగా ఉపయోగించుకొనుటకు అనువైన నిటారుగా నుండిన అనేక చోట్లను అరణ్యము సమకూర్చి యుండును గనుక, దేవాలయ శిఖరమును ఎంపికచేసికొనుట వలన అదొక మస్సీయ సంబంధమైన బహిరంగ ప్రదర్శన

సంకేతమై యుండినదను భావమును ధ్వనించుచున్నది."[15] యేసు దేవాలయ శిఖరము నుండి క్రిందికి దుముకియుండినట్లయితే, "సిలువమరణము తప్పియుండేది, ఎటువంటి ప్రయాసమైనను లేదా వేదనయైనను లేకుండానే కిరీటము ప్రాప్తించియుండేదే" అని విల్యమ్ హెండ్రిక్‌సన్ చెప్పుచున్నాడు.[16]

**వచనము 6.** ఆయన తన గుర్తింపును రుజువు చేసికొనవలెనని సాతాను యేసును విన్నవించుకొనుచుండెను: **నీవు దేవుని కుమారుడవైతే క్రిందికి దుముకుము.** వాని సవాలుకు తోడుగా వాడు, విశ్వసించువారిని కాపాడుటకు ఆయన తన దూతలను పంపునని దేవుడు వాగ్దానము చేసిన లేఖన భాగమును, కీర్తనలు 91:11, 12 వచనములను ఉల్లేఖించి చెప్పుచున్నాడు: **ఆయన నిన్ను గూర్చి తన దూతల కాజ్ఞాపించును, నీ పాదమెప్పుడైనను రాతికి తగులకుండ వారు నిన్ను చేతులతో ఎత్తికొందురు.** ఈ విషయాన్ని మోర్రిస్ ఇలా వివరించుచున్నాడు, "దేవదూతలు తీసికొను శ్రద్ధ, ఆకస్మికముగా సంభవించు ఎంతటి అల్పమైనా ఆపదయైనను సంభవించుటకు అసాధ్యమగునంత గొప్పదైయుండునని సాతాను సూచించుచున్నాడు. కాలి వ్రేలు తెగిపోయిన గుర్తులు సహితము అసలే అగుపించవు!"[17] ఈ వచనంలో మరియు లూకా సువార్తలను (లూకా 4:10, 11), సాతాను లేఖనమును ఉల్లేఖించి పలుకుచున్నట్లు చిత్రీకరింపబడినది. వాడు లేఖనములని ఈ వాక్యభాగమును సరిగానే ఉల్లేఖించి చెప్పాడు, కానీ సందర్భము సముచితమైనది కాదు.

**వచనము 7.** ఈ వాక్యభాగము ఎల్లప్పుడు విశ్వాసులను ప్రోత్సాహించుట కొరకే ఉద్దేశింపబడినది, కానీ ఎన్నడను దేవుని శోధించుటకు కాదని లేఖనములలో ఉండి రుజువు చేయుట ద్వారా యేసు, సాతాను ఈ వాక్యభాగమును అనుచితముగా ప్రయోగించిన విషయాన్ని సరిదిద్దాడు. మరొక పర్యాయము, ఆయన ద్వితీయోపదేశకాండములో నుండి ఉల్లేఖించి చెప్పాడు: **ప్రభువైన నీ దేవుని శోధింపవలదని, మరి యొక చోట రాయబడి యున్నది** (ద్వితీయోపదేశకాండము 6:16). ఈ వాక్యభాగము ఇశ్రాయేలు ప్రజలు మస్సా యొద్ద దేవుని పరిక్షించుట గూర్చి ప్రస్తావించుచున్నది, ఈ వివరణ నిర్గమకాండము 17:1–7లో రాయబడి యున్నది. ఇశ్రాయేలు జనాంగము అరణ్యములని రెఫదీములో యుండినప్పుడు, త్రాగుటకు వారికి నీళ్లు దొరకలేదు. గనుక వారు మోషేకు విరోధముగా సణుగుచు తద్వారా దేవుని పరీక్షించుచుండిరి. వారు, "దేవుడైన యెహోవా నిజముగా మా మధ్య ఉన్నాడా, లేదా?" అని ప్రశ్నించారు. ఆ స్థలము "మస్సా" ("శోధించుట") మరియు "మెరీబా" ("వాదము") అనియు పిలువబడింది. ద్వితీయోపదేశకాండము 6:16ను ఉల్లేఖించి చెప్పుట ద్వారా, ఆయన దేవుని శోధించడని యేసు ఘోషించుచుండెను. యేసు తన తండ్రి యందు నమ్మకముంచాడు గనుక దేవుని విషయంలో ఇశ్రాయేలు ప్రజలు విఫలులైనట్లుగా ఆయన విఫలుడు కాలేదు.[18]

## మూడవ శోధన (4:8–10)

**[8]మరల, అపవాది మిగుల ఎత్తయిన యొక కొండ మీదికి ఆయనను తోడుకొనిపోయి, యీ లోకరాజ్యములన్నిటిని, వాటి మహిమను ఆయనకు చూపి [9]–నీవు సాగిలపడి నాకు నమస్కారము నాకు నమస్కారము చేసిన యెడల వీటన్నిటిని నీకిచ్చెదనని ఆయనతో చెప్పగా**

**[10]యేసు వానితో–సాతానా, పొమ్ము**
**–ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి**
**ఆయనను మాత్రము సేవింపవలెను అని రాయబడి యున్నదనెను**

**వచనము 8.** వాగ్దానము చేయబడిన దేవుని రాజ్యమునేలు రాజగుటకై యేసు ఈ లోకమునకు వచ్చెను. అక్షరాలా ఇదే జరుగునట్లు దేవుడు చూడవలసియున్నట్లయితే, యేసు సిలువ మార్గములో పయనించవలసినదే. ఆయన మహిమకు సాతాను దగ్గర దారిని యేసుకు చూపించుచుండెను: **అపవాది మిగుల ఎత్తయిన యొక కొండ మీదికి ఆయనను తోడుకొనిపోయి, యీ లోకరాజ్యములన్నిటిని, వాటి మహిమను ఆయనకు చూపెను.** ఈ దృశ్యము గత విషయాలను, అనగా మోషే నెబో పర్వతము మీదికి వెళ్లి ఆయన కళ్లముందుండిన వాగ్దాన దేశమును నలుదిశల తిలకించిన విషయాన్ని జ్ఞప్తికి తెచ్చునదైయున్నది (ద్వితీయోపదేశకాండము 3:27; 34:1–4). *Kosmos* (కాస్మోస్) అను పదము "లోకమును," లేఖనములలో అది మరొక చోట (రోమీయులకు 1:8; 4:13; కొలొస్సయులకు 1:6) సూచించుచున్నట్లు, ఒక పరిమితమైన పరిమాణములో సూచించవచ్చును.[19] విషయము ఇదైయున్నట్లయితే, *kosmos* అను పదము అత్యధికంగా పాలస్తీనాను మాత్రమే సూచించి యుండవచ్చును. కొందరు, మరొక ప్రక్క అపవాది మరియు యేసు ఈ లోకమందంటను గల "రాజ్యములన్నిటిని" అక్షరాలా తిలకించుచుండిరని వాదించుటకు అశింపవచ్చును. యేసు అక్షరాలా సకల రాజ్యములను చూశాడా, లేక అవన్నియు ఆయన కళ్లముందున్నట్లు మామూలుగా తన మనస్సులో ఊహించుకొన్నాడా అను విషయము ఈ శోధన సందర్భములో అంత ప్రాముఖ్యమైన అంశము కాదు.

**వచనము 9.** మెస్సీయ సకల జనములను పరిపాలించునని పాత నిబంధన సూచించినది (కీర్తనలు 2:6, 8; 72:8–11; దానియేలు 7:14). ఏదిఏమైనా, క్రీస్తు శ్రమనొంది మరణించిన తరువాత మాత్రమే ఈ సార్వత్రిక నియమము అమలౌతుంది (28:18; ఫిలిప్పీయులకు 2:8–11). సంక్షిప్తంగా చెప్పుకొంటే, సాధ్యమైనంత తక్కువ నిరోధములున్న బాటనే యేసు ఎంపికచేసికొనునట్లు సాతాను ఆయనను శోధించుచుండెను. **నీవు సాగిలపడి నాకు నమస్కారము చేసిన యెడల వీటన్నిటిని నీకిచ్చెదను** అని వాడు ఆయనతో చెప్పెను.

ఈ లోక రాజ్యములన్నిటిని యేసుకు సాతాను ఎలా ఇవ్వగలడు? సువార్త రచయితయైన లూకా ప్రకారము, "ఈ అధికారమంతయు, ఈ రాజ్యముల మహిమయు నీకిత్తును; అది నాకప్పగింపబడియున్నది, అదెవనికి నేను ఇయ్యగోరుదునో వానికిత్తునని" కూడ సాతాను యేసుతో అన్నాడు (లూకా 4:6). అపవాది చెప్పిన ప్రకటన నమ్మదగినదైనట్లయితే, దేవుడు వానికి ఈ లోకముపై కొంత పరిమితమైన అధికారమును అనుమతించాడని అర్థమగుచున్నది. ఈ అర్థవివరణ "ఈ లోకాధికారిగా" (యోహాను 16:11) మరియు "ఈ యుగ సంబంధమైన దేవతగా" (2 కొరింథీయులకు 4:4) సాతానుకు గల పరిమితమైన అధికారమును వర్ణించు ఇతర వాక్యభాగములతో ఏకీభవించుచున్నది.

**వచనము 10.** అందుకు యేసు, **సాతానా, పొమ్ము** అని అపవాదితో చెప్పాడు. ఇటువంటి మాటలే మత్తయి రాసిన సువార్తలో మరొక చోట అగుపించును, అది "సాతానా, నా వెనుకకు పొమ్ము!" అని యేసు పేతురు చెప్పిన సందర్భము (మత్తయి 16:23). ఆ

సందర్భములో, యేసును శోధించుటకు పేతురును ఉపయోగించుచుకొనుచుండెను. ఇప్పటి సందర్భములో, ఆయన సమక్షములో నుండి వాడు వెంటనే వైదొలగవలెనని యేసు అపవాదికి ఆజ్ఞాపించాడు.

మరొక పర్యాయము, యేసు లేఖనముతోనే అపవాదికి సమాధానమిచ్చాడు. ఆయన సెప్టజింట్‌లోని ద్వితీయోపదేశకాండము 6:13ను ఉల్లేఖించి చెప్పాడు: "ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రమే సేవింపవలెను" అని రాయబడియున్నదనెను. అపవాదికి సమాధానమిచ్చిన ప్రతిసారి, యేసు ద్వితీయోపదేశకాండములో నుండి ఉల్లేఖించి చెప్పాడు. అసలు సందర్భములో ఈ ఉల్లేఖనము ఇశ్రాయేలు జనులకు ఒక హెచ్చరికను కలిగియున్నది. ఇశ్రాయేలు జనాంగము వాగ్దాన దేశములో కాలు మోపిన పిమ్మట, ఆయన వారితో చేసిన నిబంధన వాగ్దానముల ప్రకారము వారిని ఆశీర్వాదించినది దేవుడైన యెహోవాయే అని వారు మర్చిపోవునట్లు వారు శోధింపబడుదురు. అంతమాత్రమేగాక,వారు కానానీయుల దేవతలను ఆరాధించునట్లు (కొన్ని పర్యాయములు రాజకీయ లబ్ధి నిమిత్తము) ప్రభావితులౌదురు. ద్వితీయోపదేశకాండము 6:14, 15లో ఇలా రాయబడి యున్నది: "మీరు ఇతర దేవతలను, అనగా మీ చుట్టునున్న జనముల దేవతలను సేవింపకూడదు, నీ మధ్యను నీ దేవుడైన యెహోవా రోషముగల దేవుడు గనుక నీ దేవుడైన యెహోవా కొపాగ్ని ఒక వేళ నీ మీద రగులుకొని, దేశములో నుండకుండ నిన్ను నశింపజేయును."

దేవుని ప్రజలు, ఇశ్రాయేలీయులు, కానానీయుల దేవతలను ఆరాధించుట ద్వారా పదే పదే విఫలులగుచు దేవునికి విరోధులగుచుండిరి, కానీ దేవుని కుమారుడైన యేసు క్రీస్తు తన తండ్రి యెడల ఉండవలసి అంకితభావముతో సంపూర్ణంగా విశ్వసనీయమైనవాడై యుండెను. ఆయన అపవాదికి తలవంచుటకు తృణీకరించాడు.[20] దేవుని యెడల యేసు ప్రదర్శించిన సంపూర్ణ సమర్పణ, సింహాసనము నలంకరించుటకు అదొక మార్గమై యుండినది. *"మాత్రము"* అను మాట గూర్చి మోర్రిస్ మన సావధానమును ఆకర్షించుచున్నాడు. "మాత్రము అను మాట ఒక ముఖ్యమైన పదమై యున్నది. యేసు వానికి నమస్కరించాలే గాని వాడు ఆయనకు సర్వలోకముపై సార్వభౌమాధికారమియ్యదలచాడు, కానీ యేసు దేవుని మాత్రమే ఆరాధించాడు గనుక పరలోకమందును భూమిమీదను ఆయనకు సర్వాధికారమియ్యబడినదని తలపొయుట సమర్థనీయముగా యుక్తమని" ఆయన రచించాడు.[21] యేసు రాజ మకుటమను ధరించక మునుపు ఆయన సిలువను భరించవలసి యుండెను. యేసు చూపిన మాదిరిని అనుసరించుటయే (1 పేతురు 2:21–25) మనము "జీవ కిరీటమును" (ప్రకటన 2:10) ధరించుటకు ఒక మార్గమై యున్నది.

### ముగింపు (4:11)

**11అంతట అపవాది ఆయనను విడిచిపొగా, ఇదిగో దేవదూతలు వచ్చి ఆయనకు పరిచర్య చేసిరి.**

**వచనము 11.** మూడవ శోధన ముగిసిన తదుపరి, యేసు ఆజ్ఞను అనుసరించుచు (4:10), **అపవాది ఆయనను విడిచిపోయెను**. "... కొంతకాలము ఆయనను విడిచిపోయెను" అని లూకా రచించాడు (లూకా 4:13). యేసు అనుభవించిన శోధనలు ఆయన

అరణ్యములో ఉండగా ఎదుర్కొనినవి మాత్రమే కాదు. ఆయన "సమస్త విషయములను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను" (హెబ్రీయులకు 4:15). యేసు సిలువమరణము నొందు వరకు కూడా సాతాను ఆయనను శోధించుచునే యుండెను. యూదులు గుంపొకటి యేసును రాజుగా చేయుటకు బలవంతముగా ఆయనను పట్టుకొనజూచిన ప్రయత్నము సందర్భములో (యోహాను 6:15), ఆయన సూచకక్రియలు చేయవలెనని జనసమూహములు ఆయనను కోరినప్పుడు (లూకా 11:29), మరియు ఆయన సిలువను తప్పించుకొని వెళ్లవలెనని తన సొంత శిష్యులలో ఒకడు ఆయనను శోధించినప్పుడు (మత్తయి 16:21-23), యేసు శోధింపబడి యుండును. ఆయన సిలువ మీద వ్రేలాడుచుండినప్పుడు సహితము, "దేవాలయమును పడగొట్టి మూడు దినములలో కట్టువాడా, నిన్ను నీవు రక్షించుకొనుము, నీవు దేవుని కుమారుడవైతే, సిలువ మీద నుండి దిగుమని" జనసమూహము వేయుచుండిన కేకల ద్వారా (మత్తయి 27:40) సాతాను శోధనల సవ్వడి బహు స్పష్టముగా గొచరమగుచుండును. ఆత్మల నిమిత్తమైన వాని అన్వేషణలో, సాతాను ఎవరిని మ్రింగుదునా యని ఎడతెరిపిలేకుండా వేటాడుచు తిరుగుచుండు ఒక అడవి మృగమువలె ప్రవర్తించును (1 పేతురు 5:8).

అపవాది ఆయనను విడిచిపోగా, **దేవదూతలు వచ్చి ఆయనకు పరిచర్య చేసిరి.** దేవదూతలన "పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు" అని హెబ్రీ పత్రిక రచయిత ప్రస్తావించుచున్నాడు (హెబ్రీయులకు 1:14). నిశ్చయంగా, యేసు గెత్సేమనే తోటలో పట్టుదలతో ప్రార్థించిన తదుపరి ఒక దేవదూత ఆయనను బలపర్చినట్లుగానే (లూకా 22:43), యేసు అపవాద చేత శోధింపబడిన తరువాత దేవదూతలు ఆయనను బలపర్చారు.

✧✧✧✧✧ **పాఠములు** ✧✧✧✧✧

**శోధనల సమయములో(4:1-11)**

బహుశా, యేసు ఎదుర్కొనిన శోధనల గూర్చి చదివినప్పుడు, మనము సాతాను, ఉపవాసము, మరియు శోధనల స్వభావము గూర్చిన ప్రశ్నలు వేసికొనియుండవచ్చును. గనుక ఇప్పుడు మత్తయి 4:1-11లోని వాక్యభాగమును అధ్యయనము చేయుచు ఈ విషయంపై మన దృష్టిని కేంద్రీకరించుదాము.

*మన నిజమైన విరోధి యెవడు?* నిజముగా మన విరోధి యెవడై యున్నాడో మనము ఎరిగియుండవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. సాతాను ఒక మోసగాడై యున్నాడు. "ఆది నుండి వాడు నరహంతకుడై యున్నాడు" మరియు "వాడు అబద్ధికుడును అబద్ధమునకు జనకుడునై యున్నాడని" యేసు చెప్పాడు (యోహాను 8:44). బహూశా, వాడు ఎర్రని వస్త్రములు ధరించి, తలకిరువైపుల రెండు కొమ్ములు, ఒక తోక కలిగియుండి, వాని పైశాచిక పనులపై వెళ్లుచుండు తమాషా మనిషైయున్నాడని వానిని మరియు వాడు చేయు పనులను చూచి ప్రజలు తమాషాగా నవ్వుకొనునట్లు చేయుట వంచనతో కూడిన వాని అత్యంత సాహసకృత్యమై యుండును. చెడు, మంచిదైయున్నదని అగుపించునట్లు చేయుట ద్వారా వాడు మనలను మోసగించును (యెషయా 5:20). వాడు అశ్లీల రచనలను అదొక

"కళ" అనియు, పాపమును అదొక "అనుగుణ్యలోపము" అనియు, వ్యభిచారమును అదొక "అర్థసహితమైన ఒక అనుబంధము" అనియు, పురష స్వలింగ సంపర్కమును "అదొక ప్రత్యామ్నాయమైన జీవన శైలి" అనియు, మధ్యపానమును "సామాజికమైన సంగతి" అనియు పిలుచుచున్నాడు. ప్రజలు వాని ఆదేశముల మెరకు అనాచారవంతమైన పనులు చేయుటకు వాడు వారిని నియమించుకొనును. అపవాది యొక్క పరిచారకులు "క్రీస్తు యొక్క అపొస్తలుల వలె" అగుపించు వేషము ధరించుకొనువారై యుందురనియు, వాడే 'ఒక వెలుగు దూత వంటి వేషము" ధరించుననియు పౌలు హెచ్చరించాడు (2 కొరింథీయులకు 11:13, 14). మంచి ప్రసంగీకులు "దయ్యముల బోధలు" బోధించుట ద్వారా ప్రజలను గొప్ప సంఖ్యలో వారి యొద్దకు ఆకర్షించుకొనవచ్చును (1 తిమోతి 4:1, 2). వారు "వేషధారణ వలన మోసపరచు అబద్ధములు" మరియు సగము సత్యములు ఉపదేశించుదురు. వారు ఒక ప్రక్క విద్వేషము మరియు విభజనలు కలుగుటకు కారణమగుచునే, మరొక ప్రక్క ప్రేమ మరియు ఐక్యము గూర్చి బోధించగలరు.

*ఉపవాసము గూర్చిన మాటేమిటి?* ఉపవాసముండుట అనేక మంది క్రైస్తవులచేత ఉపేక్షింపబడుచున్న అంశము మరియు ఒక అభ్యాసమయ్యింది, అట్లయినప్పటికిని అది పాత నిబంధనలోను క్రొత్త నిబంధనలోను నేర్పించబడి అభ్యసింపబడిన బైబిల్ అంశమై యున్నది. ఇప్పుడు మనము అధ్యయనము చేయుచున్న వాక్యభాగములో గమనించుచున్నట్లుగా, యేసు ఉపవాసముండినాడు. ఉపవాసమును అభ్యసింపవలెనని ఆయన తన శిష్యులను ప్రోత్సాహించాడు (6:16–18; 17:20, 21). తార్సువాడైన సౌలు (పౌలు) ఉపవాసముండినాడు (అపొస్తలుల కార్యముల 9:9), కొన్ని పర్యాయములైతే సువార్త నిమిత్తము ఆహారము లేకుండా కాలము వెల్లబుచ్చాడు (2 కొరింథీయులకు 6:5; 11:27). భార్యభర్తలు పాటింపదలచినట్లయితే వారు ఉపవాసముండుట (బహుశా, ఆహారము తీసుకొనకుండుట కంటె ఒకరికొకరు అత్యంత సన్నిహితముగా రాకుండుట) ఒక మంచి అభ్యాసమై యుండునని పౌలు భావించియుండును (1 కొరింథీయులకు 7:5). వారు ముఖ్యమైన తీర్మానములు తీసికొనక మునుపు ఆది సంఘము ఉపవాసముండినది (అపొస్తలుల కార్యములు 13:2; 14:23).

ఉపవాసముండుట వారి బహిరంగ విధియై యున్నదని ఆయనను వెంబడించుచుండినవారికి యేసు ఆదేశించలేదు, కానీ ఆ కాలములో యూదుల నడుమ సామాన్యమైన ప్రక్రియయై యుండిన అభ్యాసమును క్రమానుగతం చేశాడు (6:16–18). తప్పుడు ఉపవాసమును ఆయన ఖండించాడు, కానీ నిశ్చయముగా ఆయన ఉపవాసమునే ఖండించలేదు. ఆయన, "మీరు ఉపవాసమున్నట్లయితే ..." అని చెప్పలేదు, కానీ దానికి బదులుగా, "మీరు ఉపవాసము *చేయునప్పుడు*" అని చెప్పాడు (6:16; నొక్కి చెప్పింది చేర్చబడినది). ఆయన పరమునకు చేర్చుకొనబడిన పిదప కూడ ఆయన శిష్యులు ఉపవాసముండవలెనని యేసు భావించాడు (9:14, 15; మార్కు 2:18–20; లూకా 5:33–35).

ఉపవాసముండుట కేవలము ఉపవాసముండుట కొరకే ఉద్దేశింపబడలేదు; అది మన మనోవైఖరిని మరియు చిత్తవృత్తిని రుజువుపర్చును. ఉపవాసముండకపోవుట ద్వారా, మనము ఆధ్యాత్మిక ఆశీర్వాదములను కొల్పోవుటకు అవకాశములు కలవు. Guy N.

Woods ఇలా రాయుచున్నాడు,

> ఉపవాసముండుట సరైన రీతిలో అభ్యసింపబడినప్పుడు, అధ్యాత్మిక అశీర్వాదమునకు అదొక మూలాధారము, చిత్తవృత్తికి ఒక క్రమశిక్షణ, అంతరంగములో బలమును మరియు శక్తిని ఉత్పాదించు ఒక అభ్యాసమౌతొంది. మనమందరమును, ఇటువంటి సందర్భములో, ఎటువంటి పోలికయైనను గల ప్రతి ప్రాపంచిక కొరికను మరియు శరీరేచ్ఛను మన హృదయములో నుండి దృఢసంకల్పముతో తొలగించుకొనుచు, ప్రార్థన మరియు ఉపవాసముతో దేవుని యొద్దకు చేరుకొని మన జీవితములకు అవసరమైయున్న ఆయన సహయమును మరియు మార్గనిర్దేశనమును సాధికారపూర్వకంగా సంపాదించుకొనవలెను. ఇటువంటి అనుభవము మనలను బలములో అపరిమితమైనవారిగాను, విశ్వాస విషయములో సంపన్నులనుగాను చేయుచు, నిజ క్రైస్తవ జీవితము జీవించగలుగునట్లు మనలను ఆయత్తము చేయును.[22]

వాగ్దానము చేయబడిన దాని దీవెనల దృష్ట్యా ఉపవాసము గూర్చి యోచించినట్లయితే మనము మంచిచేసినవారమౌదుము. ఉపవాసము అనేక పరిస్థితులలో వివేకవంతమైన విషయమును ప్రయోజనకరమైన ప్రవృత్తియు కాగలదు:

1. ఒకడు శోధింపబడుచు పరీక్షకు గురియగుచు దుఃఖముతో బాధింపబడినప్పుడు;
2. అతడు తన నిజక్రైస్తవ జీవితము యెడల ఉదాసీనముతో ఎదుగుచున్నాడని ఒక క్రైస్తవ విశ్వాసి చైతన్యవంతుడైనప్పుడు;
3. సంఘము మీదికి ఆపద వచ్చిపడినప్పుడు;
4. సంఘ పెద్దలను లేక డీకనులను (పరిచారకులను) లేదా ఒక బోధకుని ఎంపికచేసికొనుట వంటి బహూళార్ధ నిర్ణయములు సంఘములో తీసుకొనబడినప్పుడు;
5. ఒకడు తన వ్యక్తిగత జీవితము ఏదైన ఒక ముఖ్యమైన తీర్మానము చేసికొనునప్పుడు.

*సాతాను మనలను ఎలా శోధిస్తాడు?* మనము శోధింపబడుచున్నట్లుగానే యేసు కూడ శోధింపబడినాడని తరచుగా సూచింపబడుచున్నది. అనగా, సాతాను మనపై ప్రయోగించు అవే శోధన సాధనోపాయములను ఆయనపై ప్రయోగించాడు: శరీరాశ, నేత్రాశ, మరియు జీవపు డంబము (1 యెహాను 2:16). అపవాది హవ్వను శోధించిన విధానము కూడ ఇదే. నిషేదింపబడిన ఫలము "ఆహారమునకు మంచిదై" యున్నట్లు చూచినప్పుడు, హవ్వ మొదట శరీరాశ చేత శోధింపబడినది. రెండవదగ, ఆ ఫలము "కన్నులకు అందమైనదై" యున్నట్లు హవ్వ చూచినది. చివరిగా, అది "వివేకమిచ్చు రమ్యమైనదై" యుండుట ఆమె చూచినది (ఆదికాండము 3:6). రాళ్లను రొట్టెలగునట్లుగా ఆజ్ఞాపించుమని సాతాను యేసుకు చెప్పుట ద్వారా యేసు శరీరాశ విషయంలో శోధింపబడినాడు (మత్తయి 4:3). దేవాలయ శిఖరము మీది నుండి క్రిందికి దుమకుమని చెప్పుట ద్వారా యేసు జీవప డంబమను శోధనకు గురయ్యాడు (4:6). సాతాను ఆయనకు ఈ లోకరాజ్యములన్నిటిని చూపించి వాటన్నిటిని వాడాయనకిచ్చునని చెప్పుట ద్వారా యేసు నేత్రాశ శోధనను ఎదుర్కొన్నాడు

(4:8). “ప్రతివాడును తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి మరులు కొల్పబడినవాడై శోధింపబడును. దురాశ గర్భము ధరించి, పాపమును కనగా, పాపము పరిపక్వమై, మరణమును కనును” అని యాకోబు చప్పుచున్నాడు (యాకోబు 1:4, 15).

శోధన ఒక సామాన్య అనుభవమై యున్నది (1 కొరింథీయులకు 10:13). మనము శోధనను ఎదుర్కొనవలసి యున్నదను విషయము వాస్తవమై యున్నప్పటికిని, మనము దానికి లొంగి పోవలసిన అవసరమేదియును లేదు. మనలను మనము వాక్యమును ఆత్మ ఖడ్గము చేత సమాయత్తము చేసికొనుట ద్వారా యేసు ఎదుర్కొన్నట్లే, మనము దానిని ఎదుర్కొనవచ్చును (ఎఫెస్సీయులకు 6:17).

*సారంశము.* మత్తయి 4:1–11 వచనముల అధ్యయనము ఈ క్రింది పాఠములను నేర్పించుచున్నది:

1. మన గొప్ప విరోధి, సాతాను, వాడు నిజమైయున్నాడు మరియు నిర్దయుడునై యున్నాడు.
2. యేసు ఉపవాసముండినాడు కానీ మానవుల మెప్పు కొరకు చేయబడు పైపై ఉపవాసమును ఆయన ఖండించాడు.
3. శోధనయే పాపము కాదు.
4. శరీరాశ, నేత్రాశ, మరియు జీవపు డంబము ద్వారా సాతాను మనలను శోధించుచుండును.
5. దేవుని చిత్తమును ఎరిగి తదనుగుణంగా ప్రవర్తించుట ద్వారా మనము శోధనను జయింపవచ్చును (4:4, 7, 10).
6. శోధనపై సాధింపబడు విజయము ఆనందానుభూతులను, ఆశీర్వాదములను తెచ్చును (4:11).[23]

## శోధనను ఎదుర్కొనుట (4:1–11)

యేసు శోధనల నెదుర్కొనిన ఇతివృత్తమును సువార్తల రచయితలు ముగ్గురు పేర్కొన్నారు (మత్తయి, మార్కు, మరియు లూకా).[24] స్పష్టముగా, మనము కూడ శోధనలను జయించగలుగునట్లు, వాటిని ఆయన ఎలా ఎదుర్కొన్నాడో, ఎలా జయించాడో యను వివరమును మనము ఎరిగియుండవలెనని యేసు ఆశించుచున్నాడు. ఈ కథ ద్వారా మనము శోధన గూర్చిన ఈ క్రింది వాస్తవములను నేర్చుకొందుము:

*ఒకరి జీవితంలో అతి గొప్ప క్షణములు ఎదురైన సమయంలో శోధన ఎదురౌతొంది.* యేసు బాప్తిస్మము పొందిన వెనువెంటనే, ఆయన “అపవాది చేత శోధింపబడుటకు **ఆత్మ** వలన అరణ్యమునకు కొనిపోబడెను” (4:1). అదే విధంగా, మనము ఆధ్యాత్మికంగా ఉత్తేజితులమైనప్పుడు వెనువెంటనే శోధనబాధలను అంధకార క్షణములు ఎదురగుచుండును.

*శోధన తరుచుగా అదొక హేతుబద్ధమైన ఆలోచన యను మారువేషము ధరించును* (4:3–10). యేసు ఎదుర్కొనుచుండిన పరిస్థితిని ఆయన హేతుబద్ధమైనదానిగా చేసికొని దానిని ఎదుర్కోనుటకు సుళువైన మార్గమును ఎన్నుకొనునట్లు సాతాను సకల విధములా

ప్రయత్నించాడు. మనము ఏదైన ఒక పరిస్థితిని సమర్థించుకొనుచు అది సహేతుకమైనదే యని భావించినప్పుడు, మనము చేయగూడని పని ఏదో ఒకటి చేయుటకే మనలను మనము మన్నించుకొనుటకు ప్రయత్నించుచున్నవారమౌదుము.

*శోధన పైశాచిక స్వభావము కలిగియుండును.* అధికారము లేక ఆహ్లాదము కొరకైన కోరికను కలుగజేయుట ద్వారా సాతాను మనలను మభ్యపెట్టును.

*మనము శోధనను జయించునట్లు దానిని ముఖాముఖిగా ఎదుర్కొనవలెను.* యేసుకు ఎదురైన శోధనలను ఆయన దేవుని వాక్యముతో ధైర్యముగా ఎదుర్కొన్నాడు. చివరకు, సాతాను "కొంతకాలము వరకు ఆయనను విడిచిపోయెను" (లూకా 4:13). "దేవునికి లోబడియుండుడి. అపవాదిని ఎదిరించుడి అప్పుడు వాడు మీ యొద్ద నుండి పారిపోవును" అని యాకోబు రాయుచున్నాడు (యాకోబు 4:7).

## యేసు శోధింపబడగలడా? (4:1-11)

యేసు పాపము చేయునట్లు శోధింపబడగలడా లేదా అను ప్రశ్న సమాధానమీయబడుటకు అంత సులువైనది కాదు. ఈ విషయంలో విద్యావిషయిక స్థాయిలలో సమానులైనవారు సహితము ఒకరితో మరొకరు ఏకీభవించలేకున్నారు. యేసు పాపము చేయునట్లు శోధింపబడగలడను అభిప్రాయమునకు అభ్యంతరము తెలియజేయువారిలో అధిక సంఖ్యాకులు "శోధింపబడుట" అను పదము "విచారింపబడుటకు" లేక "పరీక్షింపబడుటకు" అని కూడ అనువదింపబడవచ్చునని సూచించుట ద్వారా వారి సమాధానమిచ్చుచున్నారు.

"సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను" అని హెబ్రీ పత్రిక రచయిత రాయుచున్నాడు (హెబ్రీయులకు 4:15). యేసు పాపముచేయగలిగియుండెను కానీ ఆయన పాపము చేయలేదను భావమును ఈ ప్రకటన తెలియజేయుచున్నది. ఆయన పాపము లేనివాడుగా ఉండియున్నట్లతే, ఆయన ఏ పాపము చేయలేదను వాస్తవమునకు ఏదైన అర్థము ఎందుకుంటుంది? లొంగిపోవుటకు అవకాశము లేని సందర్భములో పాపము చేయుటకు ఎటువంటి శోధనయైనను ఉండదు. హెచ్. లియో బోల్స్ ఇలా రాయుచున్నాడు, "ఆయన బాప్తిస్మము ఎంత నిజమైనదై యుండినదో, శోధన కూడ అంతే నిజమైనదై యుండినది."[25]

మనము యేసు స్వాభావమును అర్థంచేసికొనుట ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకొనవచ్చును. యేసు ఎప్పుడైనా జీవించిన ఇతరుల వంటి వాడు కాదు. ఆయన దైవత్వము మరియు మానవత్వము మిళితమై యుండిన వ్యక్తియై యుండెను: దేవుని కుమారుడును మరియు మనుష్యకుమారుడునై యుండెను. మనవలెగాక, ఆయన ద్వంద్వ స్వభావము కలిగియుండెను, దైవికమును మరియు మానవీయమునైన స్వభావము కలిగియుండెను. అలా కానట్లయితే, ఆయన సిలువ మీద మరణించియుండెడివాడు కాదు. దైవత్వము మరణించగలదా? యేసు మరణించాడు; ఆయన తమ మానవీయ స్వభావమును అప్పగించుకొన్నాడు (యోహాను 10:17, 18; లూకా 23:46 చూడుము). మనము ఎదుర్కొనుచున్నట్లే యేసు, తన మానవీయ స్వభావము మరియు చిత్తవృత్తితో శోధనను ఎదుర్కొన్నాడు.

## క్రీస్తు శోధనలు (4:1–11)

క్రీస్తు దైవత్వమును ఆయన బాప్తిస్మము పొందిన సమయంలో ఆకాశము నుండి వచ్చిన స్వరము ప్రకటించినది. "ఇదిగో ఈయన నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నానని" తండ్రి పలికాడు (3:17). ఈ సంఘటన సంభవించిన వెనువెంటనే, యేసు **ఆత్మ** వలన అరణ్యములోనికి కొనిపోబడెను, అచ్చట ఆయన సాతాను శోధనను జయంచుట ద్వారా, ఆయన దేవుని విశ్వసనీయమైన కుమారడై యుండెనని తనను తానే రుజువుపర్చుకొన్నాడు. తత్ఫలితంగా, సిలువ మార్గములో అనగా, ఆయన తండ్రి చిత్తమును నెరవేర్చి తద్వారా లోకమునకు రక్షకుడయ్యే స్థానము వరకు, ఆయన పయనించకుండునట్లు అపవాది ఆయనను ఆపుజేయుటకు ఆయన వానిని అనుమతించలేదు.

మొదటి సారి చూడగానే, యేసు ఎదుర్కొనిన శోధనలు మన అనుభవములకు బొత్తిగా భిన్నమైనవై యున్నట్లగుపించవచ్చును. ఏలయనగా రాళ్లను రొట్టెలుగా చేయగల శక్తిగాని అధికారముగాని మనకు లేదు, మనము ఒక ఎత్తైన భవనము మీద నుండి క్రిందకి దుముకుటకు లేదా సాతానుకు నమస్కారించుటకు సుముఖముగా నుండము. ఏదిఏమైనా, Hare గుర్తించిన వివరము ఇలా ఉన్నది, "దేవునిని, దేవుని కంటె తక్కువైనవానిగా మనము ఆయన యెడల వ్యవహరించుట, యేసు మనతో పంచుకొనిన ప్రాథమికమును, ములాధారమునైన శోధనయై యున్నది"[26] నిశ్చయముగా, మన జీవితములలో ఎదురయ్యే ఈ పోరాటముతో మనమందరమును గుర్తించుకొనవచ్చును.

అట్లయినప్పటికిని, యేసు ఎదుర్కొనిన శోధనలను మనము యింగా కొంచము లోతుగా గమనించినట్లయితే, మనకు ఎదురౌతున్న మన సొంత పరిస్థితులకు సమాంతరమై యున్న సంగతులను మనము చూడగలము (1) ఆయన ఆకలిగొని బలహీనుడుగా నున్న సమయంలో సాతాను యేసు యొద్దకు వెళ్లి, ఆయన తన న్యాయసమ్మతమైన కొరికను న్యాయసమ్మతముకాని విధానములో తీర్చుకొనుమని ఆయనను శోధించాడు (4:3). సాతాను నేటికిని అదే వ్యూహమును ప్రయోగించుచున్నాడు – దొంగతనము, జారత్వము లేదా ఇతరమైన ఏదో ఒక దౌష్ట్యముల ద్వారా మనలను శోధించుచున్నాడు. (2) యేసు తన గుర్తింపును రుజువుచేసికొనవలసినదిగా సాతాను ఆయనను శోధించాడు (4:5, 6). నేటికిని మన అహంభావమును ఆవగాహన విషయంలో వాడు మనలను ఆకర్షితులను చేయుచునే యున్నాడు, ఇతరుల మనస్సులను గాయపరచు మాటలు పలుకుట ద్వారా లేక మూర్ఖపు సాహసకృత్యములను చేయుటకు సాహసించుట ద్వారా మనము ఇతరుల కంటె ఉన్నతమైనవారమని గుర్తించుకొనవలెనని మనలను శోధించుచున్నాడు. (3) సిలువ లేకుండ సింహాసనాసీనుడగుటకు రాజ మకుటమును సంపాదించుకొనుటకు – యేసు సులభమైన మార్గమును ఎన్నుకొనునట్లు సాతాను అయనను శోధించాడు (4:8, 9). నైతిక విషయములో మనము రాజీపడుచు, అత్యల్పమైన అవరోధములుండు మార్గమును ఎన్నుకొనునట్లు నేడు కూడ వాడు మనలను అదే విధముగా శోధించుచన్నాడు. అది నీవు రాయుచున్న పరీక్షలో మోసము చేయుటయై యుండవచ్చును, ఒక "పచ్చి అబద్ధము" పలుకుటయై యుండవచ్చును, లేక ఏదైన ఒక అనివార్యమైన కర్తవ్యమును నెరవేర్చకపోవుటయై యుండవచ్చును.

యేసు వలె, మనము విశ్వసనీయమైన దేవుని పిల్లలమై యుండుటకు పిలువబడి యున్నాము (గలతీయులకు 3:26–29 చూడుము). క్రీస్తు వలె గాక, మనకు ఎదురయ్యే

శోధనలకు మనము తరుచుగా లోంగిపోదుము. అదృష్టవశాత్తు, ఆయన "సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడెను" గనుక "మన బలహీనతలయందు మనతో సహానుభూతిని పంచుకొనుటకు" మనకొక గొప్ప ప్రధాన యాజకుడున్నాడు. ఆయన పాపము లేనివాడుగా ఉండెను గనుక మన పక్షమున తండ్రి సన్నిధిలోనికి ప్రవేశించుటకు ఆయన అర్హుడై యున్నాడు (హెబ్రీయులకు 4:14–16).

డేవిడ్ స్ట్యూవర్ట్

**నిశ్శబ్దము మరియు ఏకాంతము యొక్క క్రమశిక్షణ (4:1–11)**

సందడిగా ఉంటూ సద్దుచేసెడి లోకములో, ఆయా పనులలో నిమగ్నమై వాటి ఒత్తిడులకు గురియగుచున్న లోకములో మనము జీవించుచున్నాము గనుక మనము నిశ్శబ్దమును పాటించు క్రమశిక్షణను అభివృద్ధిచేసికొనవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. మనము కొన్ని పర్యాయములు మన చుట్టూరా నున్న ప్రపంచములో నుండి శబ్దము, దూరదర్శిని, ఆకాశవాణి, సిడి ప్లేయర్, లేక సెల్‌ఫోన్ లేని చోటికి, బుద్ధిపూర్వకంగా తొలిగిపోవలెను. ఇప్పుడున్న ఈ సాంకేతిక విజ్ఞానములు లేకుండా మనము ఎప్పుడైనాగాని ఎలా జీవించామో?

మనము ఏకాంతవాస క్రమశిక్షణను అభ్యసించుటకు నేర్చుకొనవలసి యున్నది. మనము "తలుపు మూయబడిన గది" లోనికి వెళ్లి ఆధ్యాత్మిక విషయాల గూర్చి ధ్యానించుచు ప్రార్థించునప్పుడు ఎటువంటి అంతరాయములైనను లేకుండా కొంత సమయము గడుపవలసి యున్నది.

ఈ క్రమశిక్షణలను మనమెందుకు అభ్యసించవలెను? కొన్ని కారణములు ఇచ్చట ఇయ్యబడినవి:

1. మనము యేసు ప్రదర్శించిన మాదిరిని అనుసరించుచుందుము (4:1; మార్కు 1:35; లూకా 4:42).
2. మనము దేవునికి మరి ఎక్కువ సమీపస్థులమౌదుము (కీర్తనలు 46:10; యాకోబు 4:7, 8).
3. మనము మానసికంగాను, శారీరకంగాను, ఆధ్యాత్మికంగాను, మరియు భావోద్రేకములలోను బలపర్చబడుదుము (లూకా 2:52).
4. మనము మన జీవితముల గూర్చిన దేవుని చిత్తమును కనుగొనుటలో సమయము గడుపుచుందుము.
5. తెలియని విషయాలను, భవిష్యత్తును బహూ చక్కగా ఎదుర్కొనుటకు సన్నద్ధమౌదుము.

---

సూచనలు

[1]Robert H. Mounce, *Matthew*, New International Biblical Commentary (Peabody, Mass.: Hendrickson Publishers, 1991), 28. [2]Graham H. Twelftree, "Temptation of Jesus," in *Dictionary of Jesus and the Gospels*, ed. Joel B. Green and Scot McKnight (Downers Grove, Ill.: InterVarsity Press, 1992), 824-25. [3]Douglas R. A. Hare, *Matthew,* Interpretation (Louisville: John Knox Press,

1993), 24. [4]R. T. France, *The Gospel According to Matthew*, The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 97. [5]Jack P. Lewis, *The Gospel According to Matthew*, Part 1, The Living Word Commentary (Austin, Tex.: Sweet Publishing Co., 1976), 67. [6]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 3d ed., rev. and ed. Frederick W. Danker (Chicago: University of Chicago Press, 2000), 793. [7]John MacArthur, Jr., *The MacArthur New Testament Commentary: Matthew 1-7* (Chicago: Moody Press, 1985), 87. [8]H. Leo Boles, *A Commentary on the Gospel According to Matthew* (Nashville: Gospel Advocate Co., 1936), 96. [9]ప్రజలు హేతుబద్ధముకాని పనులు చేయునట్లు తీవ్రమైన ఆకలి నొప్పులు వారిని పురికొల్పినవి. షొమ్రోను దేశము ముట్టడింపబడిన రోజుల్లో వారు ఎదుర్కొనిన కరువు కాలంలో ఒకడు తన సొంత బిడ్డను చంపుకొని తినుట విభ్రాంతిని కలిగించునదియు విడ్డూరమునైన సోదాహరణమై యున్నది (2 రాజులు 6:28, 29). [10]Leon Morris, *The Gospel According to Matthew,* Pillar Commentary (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1992), 74.

[11]Robert H. Gundry, *Matthew: A Commentary on His Literary and Theological Art* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1982), 56. [12]Lewis, 69. [13]Josephus *Antiquities* 15.11.5. [14]*Pesiqta Rabbati* 36; quoted in Twelftree, 823. [15]Gundry, 56. [16]William Hendriksen, *New Testament Commentary: Exposition of the Gospel According to Matthew* (Grand Rapids, Mich.: Baker Book House, 1973), 230. [17]Morris, 76. [18]Donald A. Hagner, *Matthew 1-13*, Word Biblical Commentary, vol. 33A (Dallas: Word Books, 1993), 67. [19]Albert Barnes, *Notes on the New Testament: Matthew and Mark*, ed. Robert Frew (Philadelphia: N.p., 1832; reprint, Grand Rapids, Mich.: Baker Book House, 1974), 35. [20]"మనుష్యులకు గాని (అపొస్తలుల కార్యములు 10:26) మరియు దేవదూతలకు గాని (ప్రకటన 19:10) నమస్కరించుట నిషేధింపబడినది; అలాగైతే అపవాదిని ఆరాధించుట అంతకంటె ఎక్కువగా నిషేధింపబడినదై యుండునుకదా!" అని Jack P. Lewis రచించాడు. (Lewis, 70.)

[21]Morris, 78. [22]Guy N. Woods, "Questions and Answers," *Gospel Advocat*e (17 June 1982): 358. [23]ఈ సారాంశములో నున్న జాబితా Jack Wilhelm, "Lessons from the Temptation of Jesus," *RSVP Newsletter* 154-10-83-37 (1983) నుండి అనుకూలించుకొనబడినద. Jack Wilhelm, P.O. Box 2222, Florence, AL 35630 వారి అనుమతితో ఉపయోగించుకొనబడినది. [24]యేసు ఎదుర్కొనిన ఇతర శోధనల గూర్చిన నివేదికలు మార్కు 1:12, 13 మరియు లూకా 4:1–13లో రాయబడి యున్నవి. [25]Boles, 95. [26]Hare, 26.